



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక :179 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 5 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 179 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 5 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## కూటమి గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవని

- ఆ ఇద్దరూ రెండో ప్రాధాన్యత ఓటు అవసరం లేకుండా గెలిచారు: సీఎం చంద్రబాబు
- రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ
- మరోసారి చరిత్ర సృష్టించామన్న చంద్రబాబు
- ఇంత మెజారిటీ తానెప్పుడూ చూడలేదని వెల్లడి
- కలిసి పనిచేస్తే ఇలాంటి అనూహ్య ఫలితాలే వస్తాయని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్: రాష్ట్రానికి రూ. 6.5లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా దాదాపు 5లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్ ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవనిగా పనిచేస్తుందన్నారు. “గతంలో 3 రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారు. అసాధ్యమనుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ సుసాధ్యమైంది. విశాఖ రైల్వేజోన్ పూర్తి చేసుకున్నాం. రూ. 1.9లక్షల కోట్లతో ఎన్టీపీసీ, జెన్‌కో ప్లాంటు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అందరూ కలిసి పనిచేయాలి. అందరూ కలిసి పనిచేసినప్పుడు ఫలితాలు అనూహ్యంగా ఉంటాయి. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని తెదేపా కార్యకర్తలకు పిలుపునిచ్చాం. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కలిశాం.. స్వప్రయోజనాలు లేవు. మూడు పార్టీలు కలిసి సమైక్యంగా పనిచేశాం. మూడు పార్టీల ఐకమత్యం శాశ్వతంగా ఉండాలి. ఒకరికొకరు గౌరవించుకొనే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలి. మూడు పార్టీలు ప్రజల్లో ఉంటే భవిష్యత్తులో ఏ పార్టీకి అవకాశం ఉండదు. త్వరలోనే తల్లికి వందనం అమలు చేస్తాం” అని సీఎం వివరించారు.

**గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు శ్రీరామరక్ష**

గోదావరి నీళ్లు పోలవరం నుంచి బనకచర్లకు తీసుకెళ్తా అని చెప్పా. సముద్రంలోకి పోయే నీళ్లు తీసుకెళ్తామంటే ఒక పార్టీ రాజకీయం చేస్తోంది. తెలుగుజాతి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం. నాకు రెండు ప్రాంతాలు సమానం.. రెండు కళ్లు అని చెప్పా. సముద్రంలోకి వృథాగా పోయే జలాల్ని కరవు ప్రాంతాలకు తీసుకెళ్తానంటే కొంత మంది రాజకీయం చేస్తున్నారు. ఒకరు మాట్లాడితే తాము వెనకబడిపోతామేమోనని మరికొందరు మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును నేను ఎప్పుడూ వ్యతిరేకించలేదు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టండి.. నీళ్లు తీసుకోండి. గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు శ్రీరామరక్ష. సముద్రంలోకి పోయే నీళ్లు కరవు ప్రాంతానికి తీసుకెళ్తే ఎవరూ బాధపడనక్కర్లేదు. గంగ, కావేరి నదులను అనుసంధానం చేయాలి.

వివరాలు 2లో..

## ‘తల్లికి వందనం’ పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్

- ‘తల్లికి వందనం’ పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామన్న మంత్రి
- పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం
- ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం ‘తల్లికి వందనం’ పథకాన్ని త్వరలోనే అమలుచేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ ను త్వరలోనే ప్రకటిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

వివరాలు 2లో..

## విద్యుత్ ఛార్జీలను పెంచిన పాపం జగన్ దే

- వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్న గొట్టిపాటి రవి
- ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేస్తున్నారని విమర్శ
- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదేనని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు

వివరాలు 2లో..



## ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత కూటమి నేతలు మాట మార్చారు

- ఎవరు గెలిస్తే వారు తమ అభ్యర్థి అని చెప్పుకుంటున్నారని అమర్ నాథ్ విమర్శ
- ఓటమిని హుందాగా ఒప్పుకోవాలని హితవు
- ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత కూటమి నేతలు మాట మార్చారని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ విమర్శించారు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే

వివరాలు 2లో..

## అలిపిరి మెట్ల మార్గంలో చిరుత కలకలం

- రెండేళ్ల కిందట అలిపిరి నడక మార్గంలో బాలికను చంపేసిన చిరుత
- ఈ మార్గంలో తరచుగా చిరుతపులుల సంచారం
- భయాందోళనలకు గురవుతున్న భక్తులు



పెన్ పవర్ డెస్క్: రెండేళ్ల కిందట తిరుమల అలిపిరి మెట్ల మార్గంలో ఆరేళ్ల బాలికను చిరుత పులి చంపేసిన ఘటన తర్వాత కాలినడకన కొండపైకి వెళ్లే వారు అప్రమత్తంగా

వివరాలు 2లో..

## వనతారాలో పర్యటన... పులి పిల్లలకు పాలు తాగించిన ప్రధాని మోదీ...

- గుజరాత్ లో 3 వేల ఎకరాల్లో వనతారా వన్యప్రాణి సంరక్షణ కేంద్రం
- అన్నీ తానై చూసుకుంటున్న అనంత్ అంబానీ
- వనతారాలో వింతలు, విశేషాలు తిలకించిన ప్రధాని మోదీ



పెన్ పవర్ డెస్క్:రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ కలల ప్రతిరూపం... వనతారా కృత్రిమ అభయారణ్యం. ఇక్కడ రకరకాల జంతు జాతులు, పక్షి జాతులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యంగా, గాయపడిన, వ్యాధుల బారిన పడిన జంతువులకు, పక్షులకు చికిత్స అందిస్తూ, వాటిని

వివరాలు 2లో..

## పోసానిపై మరో కేసు - గుంటూరు జైలు నుంచి ఆదోనికి తరలింపు



- పోసానిని వెంటాడుతున్న వరుస కేసులు
- ఆదోని త్రీ టౌన్ పీఎస్ లో పోసానిపై మరో కేసు
- పీటీ వారెంట్ పై పోసానిని అదుపులోకి తీసుకున్న ఆదోని పోలీసులు

పెన్ పవర్ డెస్క్:సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటా డుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు.

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలు.. మరో కూటమి అభ్యర్థి ఘన విజయం

- ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం
- పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులపై గెలుపు
- ఇంత గొప్ప విజయం సాధించినందుకు సంతోషంగా ఉందన్న పేరాబత్తుల
- ఇప్పటికే ఉమ్మడి కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజా ఎన్నిక



పెన్ పవర్ డెస్క్:ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులపై గెలుపొందారు. ఏడో రౌండ్ ముగిసేసరికి 70వేల ఓట్ల వ్యత్యాసం ఉంది. ఎనిమిదో రౌండ్ కౌంటింగ్ కొనసాగుతోంది. ఇది పూర్తయితే మెజార్టీలో స్వల్ప

వివరాలు 2లో..

## నేడు, రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనం
- ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ
- అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు తిరుగు పయనం
- 6న ఉదయం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ఆ రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు



వివరాలు 2లో..

## ఐపీఎల్ మ్యాచ్‌లకు విశాఖ స్టేడియం సిద్ధం... కార్పొరేట్ బాక్సులతో కొత్త హంగులు


- వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మార్చి 24, 25 తేదీల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు
- స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్
- ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించి ఏర్పాట్లపై కేశినేని సంతృప్తి



పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్-విశాఖపట్నం జిల్లా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ స్టేడియం (ఏసీఏ-వీడీసీఏ)లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈరోజు విజయవాడ ఎంపీ,

వివరాలు 2లో..

## దశాబ్దాల చరిత్ర ఉన్న విశాఖ లైట్ హౌస్ ను కూల్చేస్తారా?



వివరాలు 2లో..

- 1902లో విశాఖ లైట్ హౌస్ నిర్మాణం
- 1962లో సేవలకు దూరమైన లైట్ హౌస్
- ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న వైనం

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఎఫెక్ట్..

# పాకిస్థాన్‌కు కొత్త కెప్టెన్

**పాకిస్థాన్ టీ20 కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌కు షాక్**

**రిజ్వాన్‌ను తప్పించి సల్మాన్ అలీ అఘాకు పగ్గాలు**

**కివీస్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేల కోసం జట్ల ప్రకటన**

**వన్డే కెప్టెన్సీ మాత్రం రిజ్వాన్‌కే అప్పగించిన పీసీబీ**



పాకిస్థాన్ టీ20 కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు గట్టి షాక్ ఇచ్చింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం న్యూజిలాండ్‌కు వెళుతున్న పాకిస్థాన్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా రిజ్వాన్‌ను తప్పించి సల్మాన్ అలీ అఘాకు పగ్గాలు అప్పగించింది. అయితే, మూడు వన్డేల సిరీస్‌కు మాత్రం రిజ్వానే కెప్టెన్సీ చేస్తాడని పీసీబీ వెల్లడించింది. మార్చి 16 నుంచి కివీస్‌తో పాక్ ఐదు టీ20లు, ఆ తర్వాత మూడు వన్డేలు ఆడనుంది. ఇక తాను ఆతిథ్యమిస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ ఘోరంగా విఫలమైన సంగతి తెలిసిందే. ఒక్క విజయం కూడా నమోదు చేయకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ నేపథ్యంలోనే జట్టులో కీలక మార్పుల దిశగా పీసీబీ అడుగులు వేస్తోంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ కూడా ఉన్నందున ఇప్పటినుంచే చర్యలు తీసుకుంటోంది. కివీస్‌తో టీ20, వన్డే సిరీస్‌లకు పాక్ స్క్వాడ్ ఇలా..

టీ20 జట్టు: హసన్ నవాజ్, ఒమైర్ యూసుఫ్, మహ్మద్ హారీస్ అబ్దుల్ సమద్, సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), ఇర్ఫాన్ నియాజీ, ఖుష్దిల్ షా, షాదాబ్ ఖాన్ అబ్బాస్ అఫ్రిది, జహందాద్ ఖాన్, మహ్మద్ అలీ, షాహీన్ షా ఆఫ్రిది, హారీస్ రవూఫ్, సుఫియాన్, సుఫీయాన్ ముఖీం, అబ్రార్ అహ్మద్, ఉస్మాన్ ఖాన్‌వన్డే జట్టు: మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్), సల్మాన్ అలీ అఘా, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, అకీఫ్ జావేద్, బాబర్ అజామ్, ఫహీమ్ అష్రఫ్, ఇమామ్-ఉల్-హక్, ఖుష్దిల్ షా, మహ్మద్ అలీ, మహ్మద్ వసీం జూనియర్, ఇర్ఫాన్ నియాజీ, సుఫీయాన్ ముఖీం, తయ్యాబ్ తాహిర్, నసీమ్ షా.

# హాఫ్ సెంచరీతో ఆస్ట్రేలియాను నిలబెట్టిన స్టీవ్ స్మిత్



దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరుగుతున్న సెమీ ఫైనల్ మ్యాచ్ పోటాపోటీగా జరుగుతుంది. ఓ వైపు వికెట్లు తీసి భారత బౌలర్లు రాణిస్తుంటే.. మరోవైపు కంగారూల కెప్టెన్ స్టీవ్ స్మిత్ భారత బౌలింగ్ కు ఎదురొడ్డి నిలుస్తున్నాడు. అజేయ హాఫ్ సెంచరీ చేసి జట్టును ముందుకు తీసుకెళ్తున్నాడు. కఠినమైన దుబాయ్ పిచ్ పై 68 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసి జట్టును ఆదుకున్నాడు. ఈ మ్యాచ్ లో రెండు సార్లు స్మిత్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. షమీ రిటర్న్ క్యాచ్ పట్టకపోవడం వలన బతికిపోయిన స్మిత్.. అంతకముందు బంతి స్టంప్స్ కు తగిలినా బెయిల్స్ పడకపోవడంతో ఊపిరి పీల్చుకున్నాడు. ఈ రెండు అవకాశాలను బాగా ఉపయోగించుకున్న స్మిత్ ఆసీస్ ను దగ్గరుండి నడిపిస్తున్నాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతూ ప్రస్తుతం 60 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. స్మిత్ ఇన్నింగ్స్ లో నాలుగు ఫోర్లు ఒక సిక్సర్ ఉన్నాయి. స్మిత్ తో పాటు ట్రావిస్ హెడ్ రాణించడంతో ప్రస్తుతం ఆస్ట్రేలియా 28 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. క్రీజ్ లో స్మిత్ (60), అలెక్స్ క్యారీ (1) ఉన్నారు. హెడ్ ఉన్నంతసేపు వేగంగా ఆడి 33 బంతుల్లో 39 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో ఔటయ్యాడు. కొనొల్లి(0), ఇంగ్లీస్ (11) విఫలమయ్యారు, లబు షేన్ 29 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. భారత్ బౌలర్లలో జడేజా రెండు వికెట్లు తీసుకున్నాడు.

# గిల్ అత్యుత్సాహం.. హెడ్ క్యాచ్ అందుకున్న వెంటనే అంపైర్ వార్నింగ్




దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభమాన్ గిల్ కు అంపైర్ వార్నింగ్ ఇచ్చాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తొమ్మిదో ఓవర్ రెండో బంతిని భారీ షాట్‌కు యత్నించి హెడ్.. గిల్ చేతికి చిక్కాడు. హెడ్ లాంగాఫ్ దిశగా కొట్టిన ఈ షాట్ ను గిల్ పరిగెత్తుకుంటూ వస్తూ క్యాచ్ అందుకున్నాడు. అద్భుతంగా పట్టిన ఈ క్యాచ్ తో గిల్ ఒక్కసారిగా హీరో అయిపోయాడు. అయితే అంపైర్ చేతిలో మాత్రం వార్నింగ్ తప్పలేదు. పరిగెత్తుకుంటూ క్యాచ్ అందుకున్న గిల్ బంతిని కాసేపైనా చేతిలో ఉంచుకోకుండా వెంటనే కిందకి పడేశాడు. క్యాచ్ సరిగానే అందుకున్నప్పటికీ అంపైర్ ఓవర్ తర్వాత గిల్ ను దగ్గరకు పిలిచి బంతిని కాసేపైనా చేతిలో ఉంచుకోమని సూచించాడు. భవిష్యత్తులో గిల్ అత్యుత్సాహం వలన క్యాచ్ మిస్ చేసే అవకాశం ఉందని నెటిజన్స్ జాగ్రత్త చెబుతున్నారు. ఏమైనప్పటికీ గిల్ క్యాచ్ తో 54 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండో వికెట్ కోల్పోయింది. ప్రమాదకర ట్రావిస్ హెడ్ (39బీ 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు) ఔటయ్యాడు. బౌండరీలతో విరుచుకు పడుతూ జోరు మీదున్న ట్రావిస్ హెడ్ (39)ను వరుణ్ చక్రవర్తి పెవిలియన్‌కు పంపాడు. ఈ మ్యాచ్ స్మిత్ తో పాటు ట్రావిస్ హెడ్ రాణించడంతో ప్రస్తుతం ఆస్ట్రేలియా 37 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. క్రీజ్ లో అలెక్స్ క్యారీ (39), మ్యాక్స్ వెల్ (1) ఉన్నారు. హెడ్ ఉన్నంతసేపు వేగంగా ఆడి 33 బంతుల్లో 39 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో ఔటయ్యాడు. కొనొల్లి(0), ఇంగ్లీస్ (11) విఫలమయ్యారు, లబు షేన్ 29 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. భారత్ బౌలర్లలో జడేజా, షమీ రెండు వికెట్లు తీసుకున్నారు. వరుణ్ చక్రవర్తికి ఒక వికెట్ లభించింది.




మీనాక్షి చౌధర్ ఎక్కడ ఫ్యాషన్ పర్ఫెక్ట్‌గా ఉంటుంది

# ఆర్సీ17లో సమంత.. ఛాన్స్ ఉందంటారా..?

గేమ్ ఛేంజర్ తర్వాత రామ్ చరణ్ బుచ్చి బాబు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో పిరియాడికల్ మూవీగా వస్తుందని తెలుస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వి కపూర్ ని లాక్ చేశారు. ఇక ఈ సినిమా తర్వాత రామ్ చరణ్ సుకుమార్ డైరెక్షన్ లో సినిమా లైన్ లో పెట్టాడు. ఆల్రెడీ రంగస్థలం తో సూపర్ హిట్ అందుకున్న ఈ కాంబో మరో సినిమాకు రెడీ అవుతుంది. రామ్ చరణ్ తో సుకుమార్ చేసే సినిమా కథ కూడా గ్లోబల్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. పుష్ప 2 తర్వాత సుకుమార్ చేయబోతున్న సినిమా కాబట్టి మామూలుగానే ఈ సినిమా మీద అంచనాలు భారీగా ఉంటాయి. ఐతే వాటికి ఏమాత్రం తగ్గకుండా సుకుమార్ కథ రాసుకుంటున్నాడని తెలుస్తుంది. ఐతే ఆర్సీ 17 సినిమాలో మిగతా కాస్టింగ్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. ముఖ్యంగా హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలా అన్న డిస్కషన్ మొదలైంది. పుష్ప లో చేసిన రష్మిక మందన్నానే ఫస్ట్ ఛాయిస్ అని తెలుస్తుంది. ఎలాగు సుకుమార్ తో మంచి ర్యాపో ఉంది కాబట్టి రష్మిక ఈ సినిమా చేసే అవకాశం లేకపోలేదు. ఐతే అమ్మడి డేట్స్ అడ్జెస్ట్ అవుతాయా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఇక మరోపక్క రష్మిక కాకపోతే సమంత ని ఈ సినిమాలో హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నారట. సమంత ఆల్రెడీ రంగస్థలంలో రామలక్ష్మి పాత్ర చేసింది. అందుకే రాం చరణ్ సినిమాకు హిట్ కాంబోని రిపీట్ చేయాలని చూస్తున్నారట. ఐతే సమంత ఈమధ్య తెలుగు సినిమాలు చేయట్లేదు. అమ్మడు పూర్తిగా బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తుంది. ఐతే సమంత కి ఛాన్స్ ఇచ్చినా చేస్తుందా అన్న గ్యారెంటీ అయితే లేదు. ఐతే ఆర్సీ 17 సినిమాలో సమంత నటిస్తే మాత్రం ప్రాజెక్ట్ కి ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. సమంత తప్పకుండా ఈ ఛాన్స్ అందుకుంటే మరో గొప్ప అవకాశం చేజిక్కించుకున్నట్టే అవుతుంది. మరి సమంత సుకుమార్ రామ్ చరణ్ కాంబో ఫిక్స్ అవుతుందా లేదా అన్నది చూడాలి. సమంత ప్రస్తుతం బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. తెలుగులో ఆమె నిర్మాతగా మా ఇంటి బంగారం సినిమా ఒకటి అనౌన్స్ చేసింది కానీ ఆ సినిమా ఏమయ్యిందో ఇప్పటివరకు తెలియలేదు. ఐతే టాలీవుడ్ లో సినిమా చేస్తే తన రేంజ్ కి తగిన సినిమా చేయాలని అనుకుంటుంది సమంత.





సోనారిక యొక్క అద్భుతమైన ఫోటోలుబి తప్పక చూడవలసిన అందం!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com